చందంపేట మండల సమగ్రాభివృద్ధికి కృషి

చందంపేట : చిత్రియాలలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

- రైతుల భూ సమస్యలను త్వరలో పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే బాలూనాయక్
- రూ.1.66కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చందంపేట, మార్చి 1 : చందంపేట మండల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లి, పాత కంబాలపల్లి, రేకులగడ్డ, చిత్రియాల, పెద్దమూల, గాగిళ్లాపురం, మానావత్‌తండా, గన్నెర్లపల్లి గ్రామాల్లో శుక్రవారం సీసీ రోడ్లు, నూతన పంచాయతీ భవనం, డ్రైనేజీ, చిత్రియాల జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రహరీ మండలంలో సుమారు రూ.1.66 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కంబాలపల్లి, పాత కంబాలపల్లి, చిత్రియాల, పెద్దమూల, రేకులగడ్డ గ్రామాల్లో నెలకొన్న రైతుల భూ సమస్యలను త్వరలో పరిష్కరించే విధంగా అధికారులతో సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పొగిళ్ల, కంబాలపల్లి లిఫ్టు పూర్తయితే ఆయా గ్రామాల్లో పదివేల ఎకరాలకు సాగు నీరు అందనుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ బుచ్చిలచ్చిరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కమల వెంకటయ్యగౌడ్, సిరాజ్‌ఖాన్, హరికృష్ణ, ఎడ్ల అంజయ్య, మాధవాచారి, సత్తయ్య, తిరుపతయ్య, ఎంపీటీసీ లక్ష్మానాయక్, రజిత, బద్యానాయక్, సుభాశ్, రమేశ్, నాగేశ్వర్‌నాయక్, జగన్, మాజీ సర్పంచ్ బాలు, శైలేందర్, పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

- కలెక్టర్ దాసరి హరిచందన

జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మార్చి 1: గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దాసరి హరిచందన పంచాయతీ ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి శుక్రవారం వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేస్తూ గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను పూర్తిగా ప్రత్యేకాధికారులు వారి నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. ప్రతి గ్రామానికి తాగునీటి వనరులను గుర్తించాలని అన్నారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని, మొక్కల చుట్టూ బియ్యపు పొట్టు, మట్టితో కలిపి చెట్ల తేమగా ఉండడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

ప్రతి నర్సరీలో తప్పనిసరిగా మొక్కలకు ఎండ తగలకుండా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా మొక్కలకు నీరు అందించాలని ఆదేశించారు. ప్రజాపాలనకు సంబంధించి అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డీపీఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వర్‌రావు, నల్ల గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో ఆసక్తి చూపడం శుభపరిణామం

- సినీ హీరో సుమన్

విద్యార్థులకు కరాటే బెల్ట్‌ల ప్రదానోత్సవంలో పాల్గొన్న సినీ హీరో సుమన్

మిర్యాలగూడటౌన్, మార్చి 1: విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్‌లో ఆసక్తి కనబర్చడం శుభపరిణామం అని సినీ హీరో సుమన్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం కరాటే బెల్ట్‌ల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే బెల్ట్‌ల ప్రదానోత్సవ కార్యక్రమంలో పలుమార్లు మిర్యాలగూడకు వచ్చానని మహిళలు కరాటే పట్ల ఆసక్తి చూపిస్తుండడం చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. దీనివల్ల ఆత్మ విశ్వాసం, దేహ దారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. కరాటే మాస్టార్ రామకృష్ణ విద్యార్థినులకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సుమన్ షోటేఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్ బూడిద సైదులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దయానంద సరస్వతి జయంతి మహాసభలు షురూ

యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

నల్లగొండ రూరల్,మార్చి 1: జిల్లా కేంద్రంలోని రామగిరిలో గల ఆర్యసమాజ్ మందిరంలో మహర్షి దయానంద సరస్వతి ద్విశత జయంతి మహాసభలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వందమంది ఆచార్యులు, విద్యార్థులు వేద మంత్రోచ్చారణల మధ్య రెండు వందల మందితో యజ్ఞం కొనసాగింది. వైదిక సంచాలకులు స్వామి ప్రణాయనందా స్వామి, ఢిల్లీ సర్వదేశిక ఆర్య ప్రతినిధి సభ స్వామి ఆర్యవేశ్ హారై యజ్ఞ కుండాల యజుర్వేద పారాయణ యజ్ఞం ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి సాధువులు, పండితులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆర్యసమాజ్ మందిర్ రాష్ట్ర అధ్యక్షుడు విఠల్‌రావు, జిల్లా అధ్యక్షుడు బోయిపల్లి కృష్ణారెడ్డి , గోపాల్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ, కంది సూర్యనారాయణ, కె.శంకర్, మట్టపల్లి, రవి ప్రసాద్,కోటయ్య పాల్గొన్నారు

స్వపరిపాలన దినోత్సవం

అనుముల మండలం యాచారం ఎంపీపీఎస్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ పాఠాలు బోధించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి (సాగర్): సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా, మార్చి 1: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ చంద్రమోహన్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రారెడ్డి, ప్రసాద్‌నాయక్, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, గౌని రాజారమేశ్ పాల్గొన్నారు.

తిమ్మాయిపాలెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తిరుమలగిరి(సాగర్) : ఉపాధి హామీ పథకం కింద మండలంలోని తిమ్మాయిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, కృష్ణనాయక్, లాలూనాయక్, పగడాల నాగరాజు, మెరావత్ మునినాయక్, శౌరినాయక్, హచ్చునాయక్, నాగేందర్‌నాయక్, కొండలు, బీలునాయక్, బిక్కునాయక్, శివాజీనాయక్, ముని, సైదారావు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబానికి తిప్పన పరామర్శ

సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తిప్పనవిజయసింహారెడ్డి, సిద్ధార్థ

దామరచర్ల, మార్చి 1: దామరచర్ల ఎంపీటీసీ బాల లక్ష్మీసత్యనారాయణ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. ఎంపీటీసీ అత్త బాల సీతమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె ఇంటికి వెళ్లి సీతమ్మ చిత్రపటానికి పూలమాల వారు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, ఆంగోతు హతీరాం, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

శీత్లతండావాసికి మూడు ఉద్యోగాలు

హనుమ

తిరుమలగిరి(సాగర్), మార్చి 1: మండలంలోని శీత్లతండాకు చెందిన ఇస్లావత్ హనుమ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. తండాకు చెందిన కపుర పెద్దకుమారుడై హనుమా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్గానిక్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఫలితాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్‌గా, పీజీటీ ఫిజికల్ సైన్స్‌గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన హనుమ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

పుట్టంగండి వాసికి డిగ్రీ లెక్చరర్ పోస్టు

శివనాయక్

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 1 : : మండలంలోని పుట్టంగండి గ్రామానికి చెందిన మూడావత్ నాగేశ్వర్‌రావు-బుజ్జిబాయి దంపతుల కుమారుడు శివనాయక్ రెసిడెన్షియల్ గురుకుల డిగ్రీ అధ్యాపక ఫలితాల్లో లెక్చరర్‌గా ఎంపికయ్యారు. పుట్టంగండి డీఏవీ పాఠశాలలో పదో తరగతి వరకు చదివాడు. ఇంటర్ గుంటూరు, డిగ్రీ కాచిగూడ భద్రకాళి కళాశాలలో చదవగా ఉస్మానియా లో ఎంకామ్ పూర్తి చేసి ప్రస్తుతం పీహెచ్‌డీ చదువుతున్నాడు. మారుమూల గిరిజన తండా బిడ్డ డిగ్రీ అధ్యాపకుడిగా ఎంపిక కావడం పట్ల తండా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివాలయం నిర్మాణానికి రూ.2.50లక్షల విరాళం



చెక్కు అందజేస్తున్న రమేశ్‌నాయక్

నేరేడుగొమ్ము(చందంపేట), మార్చి 1 : మండలంలోని పెద్దమునిగల్ గ్రామపంచాయతీ పరిధిలో శివాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్త్యా రమేశ్‌నాయక్ రూ.2.50లక్షల చెక్కును విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ కోతి యుగేంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పంబాల అంజయ్య, నాయకులు కేతావత్ రవీందర్‌నాయక్, రామకృష్ణ, కేతావత్ జీవన్ భగత్, రమేశ్, శ్రీకాంత్, జబ్బర్‌లాల్ పాల్గొన్నారు.

పోతరాజు చెరువును పునరుద్ధరించాలి

చిట్యాల, మార్చి 1 : చిట్యాల పట్టణంలోని పోతరాజు చెరువును పునరుద్ధరించాలని కోరుతూ సీపీఐ నాయకులు శుక్రవారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎండీ అక్బర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వ్యర్థాలను ఈ కుంటలో వేయటం వల్ల అందులోని నీరు విషతుల్యమై ఆ నీటిని తాగిన మూగజీవులు మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. మున్సిపల్, రెవెన్యూ అధికారుల దృష్టికి సమ్యను తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో బొలుగూరి లింగయ్య, ఎస్‌కే షరీఫ్, గుండాల సత్తయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల అక్రమాలపై విచారణ చేపట్టాలని వినతి

తిరుమలగిరి(సాగర్), మార్చి 1: మండలంలోని పెద్దబావితండాలో మంజూరైన మరుగుదొడ్ల అక్రమాలపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మంజూరైన మరుగుదొడ్లను ప్రజలకు తెలియకుండానే గత పంచాయతీ కార్యదర్శి సహకారంతో సదరు కాంట్రాక్టర్ మరుగుదొడ్ల బిల్లు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో విచారణ చేపట్టి మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నీలా, ద్వాలి, చిన్ని, సరోజ, వెన్నెల పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలు తనిఖీ

చిట్యాల, మార్చి 1 : చిట్యాలలోని 1,3, 4 రేషన్ దుకాణాలనుడీఎస్ఓ వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 1వ తేదీ నుంచి దుకాణం తెరిచి ఉంచి కార్డుదారులందరికీ రేషన్ సరఫరా చేయాలని సూచించారు. కార్డుదారులందరూ సక్రమంగా క్రమం తప్పకుండ తమ బియ్యం తీసుకెళ్లాలని, వాటిని బయట అమ్మవద్దని సూచించారు. ఈ నెల 31వరకు ఆథరైజేషన్ ముగిసే డీలర్లందరూ తమ ఆథరైజేషన్‌ను రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ లింగస్వామి ఉన్నారు.

'పోలియో చుక్కలు వేయించాలి'

నందికొండ, మార్చి 1 : రేపటి నుంచి చేపట్టనున్న పల్స్‌పోలియోలో ఐదేండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఫ్యామిలీ అర్బ న్ హెల్త్ సెంటర్ డాక్టర్ నగేశ్ అన్నారు. నందికొండ హిల్‌కాలనీ కమలా నెహ్రూ ఏరియా దవాఖానలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వలంటీర్లు, హెల్త్ సిబ్బందికి పల్స్ పోలియో కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్లు లింగయ్య, చారి, సావిత్రమ్మ,అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వలంటీర్లు పాల్గొన్నారు.

పందనపల్లి వాసికి డాక్టరేట్

కిరణ్

కట్టంగూర్, మార్చి 1 : మండలంలోని పందనపల్లి గ్రామానికి చెందిన ఆవుల కిరణ్ బయోటెక్నాలజీలోని వైరాలజీ భాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఒడిశాలోని బయోటెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ భువనేశ్వర్‌లో జీవ సాంకేతిక విజ్ఞానం విభాగంలో డాక్టర్ సయ్యద్ గులాం హుస్సేన్ పర్యవేక్షణలో (హైపటైటీస్ సీ-వైరస్ రూపాంతరం) ఆంశంపై పరిశోధనకు డాక్టరేట్ దక్కింది. కిరణ్‌ను శుక్రవారం మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు ముప్పిడి యాదయ్య, సంకటి నాగరాజు, గజ్జి లింగయ్య, గజ్జి రవి, గంట ప్రవీణ్, కావటి యాదగిరి సన్మానించి అభినందించారు.

16న మెగా లోక్ అదాలత్

నీలగిరి, మార్చి1 : జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 16న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి నాగరాజు పర్యవేక్షణలో మెగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి బి. దీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లలో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, భూ వివాదాలు, వినియోగదారుల కేసులు, ఇతర సివిల్ దావాలు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే దాదాపు 3,601 కేసులను రాజీపడదగినవిగా గుర్తించామని న్యాయవాదులు, ఇన్సూరెన్స్ , రెవెన్యూ, పోలీసు, బ్యాంక్ అధికారులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.

4న మున్సిపల్ సమావేశం

నీలగిరి, మార్చి 1 : నల్లగొండ మున్సిపల్ సాధారణ సమావేశం ఈనెల 4న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ వచ్చే వీలున్నందున మార్చి నెలకు సంబంధించిన సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు.

నేడు హజ్ యాత్రికులకు శిక్షణ తరగతులు

మిర్యాగూడ, మార్చి 1: హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఈనెల 2న ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు పట్టణంలోని ఆరాఫత్ మసీద్ (చిన్న మసీద్)లో తొలి విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డివిజన్ హజ్ సొసైటీ కార్యదర్శి ఎండీ.అర్షద్‌ఖాన్, సభ్యులు ఇస్మాయిల్, వాజిద్, అలీం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన ప్రముఖ మౌలానా మజహర్‌ఖాస్మీ హాజరై యాత్రకు వెళ్లే వారికి సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ తరగతులకు డివిజన్ వ్యాప్తంగా యాత్రికులు హాజరు కావాలని వారు సూచించారు.

17న మాదిగల జిల్లా సదస్సు

నల్లగొండ రూరల్,మార్చి 1: ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ,విద్యా,ఉద్యోగ రాజకీయ ,ఆర్థిక సంక్షేమ రంగాల అభివృద్ధి కోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 17 తలపెట్టిన మాదిగ,మాదిగ ఉప కులాల జిల్లా సదస్సుకు సంబంధించిన కర పత్రాలను ఎమ్మార్పీఎస్ భవన్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రామాజీ సైదులు, సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తుల తులసీదాస్, మేడి నర్సింహ, కాశయ్య, యాదయ్య, సత్యనారాయణ, రంజిత్, నరేశ్, రవీందర్ పాల్గొన్నారు.

శాలిగౌరారం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

పని చేసే చోటే అధికారులు నివాసం ఉండాలి

- తుంగతుర్తి మండుల ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, మార్చి 1: ప్రభుత్వం అందించే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే మండలంలో పని చేసే ప్రతి అధికారి స్థానికంగానే నివాసం ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మండుల సామేల్ సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ గంట లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూగర్భ జలాలు అడగంటిపోతున్నందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలం నుంచి ఇసుక అక్రమ రవాణా కాకుండా చూసుకునే బాధ్యత రెవెన్యూ, పోలీస్ యంత్రాంగానిదేనని ఈవిషయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేదిలేదన్నారు. మండలంలోని బైరవునిబండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో కొంతమంది అనుమతి లేకుండా ఆక్రమించుకన్నట్లు సమాచారం ఉందని, అట్టి వారిని వెంటనే బయటికి పంపించాలని అధికారులను కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు మరమ్మతు విషయమై నాకు పూర్తి సమాచారం కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీటీసీ ఎర్ర రణీలా యాదగిరి, ఎంపీడీఓ రేఖల లక్ష్మయ్య, తాసీల్దార్ అన్వర్ హుస్సేన్, వైస్ ఎంపీపీ కందుల అనిత, ప్రజాప్రతినిధుల, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా మువ్వా వేణుగోపాలస్వామి కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

త్రిపురారం, మార్చి 1: మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో మువ్వా వేణుగోపాలస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం కల్యాణ మహోత్సవం, సాయంత్రం గ్రామ సేవ నిర్వహించారు. శనివారం ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకుడుకనగాల రాజశేఖరశర్మ తెలిపారు. కల్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాజ్ఞికులు కారంపూడి వంశీకృష్ణమాచార్యులుతోపాటు వేణుగోపాలస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో అవుట్ సోర్సింగ్ కార్మికుల ఆత్మాహత్యయత్నం

దవాఖానలో చికిత్స పొందుతున్న కార్మికులు

నీలగిరి, మార్చి 1 : నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో ముగ్గురు అవుట్ సోర్సింగ్ కార్మికులు శుక్రవారం ఆత్మహత్యకు యత్నించారు. విధులు నిర్వర్తించే క్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు, కార్మికులకు మధ్య జరిగిన ఘర్షణలో తీవ్ర మనస్తాపం చెంది ముగ్గురు కార్మికులు (లలిత, నాగమణి, జానకి) మాత్రలు మింగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడడంతో వారిని అదే దవాఖానలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కొంతకాలంగా నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో 400 బెడ్‌లకు 180 మంది కార్మికులు పనిచేయాల్సిండగా 183 మంది పని చేస్తున్నారు. ప్రభుత్వం కేవలం 180 మందికి మాత్రమే వేతనాలు చెల్లిస్తుండడంతో చేసేదీ లేక ఏజెన్సీ నిర్వాహకులు వచ్చిన బడ్జెట్‌తో 183 మందికి వేతనం సర్దుబాటు చేస్తున్నారు. దాంతో వేతనం తక్కువగా వస్తుందని కార్మికులు ఇటీవల మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంటనే అదనంగా ఉన్న వారిని తొలగించి కార్మికులకు రావాల్సిన వేతనాన్ని చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కార్మికులకు శుక్రవారం వారికి విధులు కేటాయించలేదు. ఏకారణంతో విధుల నుంచి తొలగించారని కారణాలు చెప్పాలని మిగిలిన కార్మికులతో కలిసి ఆందోళనకు దిగారు. అంతా విధులు బహిష్కరించి అక్కడే బైఠాయించారు.

తాము తప్పు చేయలేదని, కేవలం వేతనాల పెంపు కోసం మంత్రికి వినతి పత్రం అందజేశామని స్పష్టం చేశారు. తమకు క్షమాపణ చెప్పి విధుల్లోకి తీసుకోవాలని రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు ఎలాంటి హామీ పత్రమూ ఇచ్చేది లేదని చెప్పడంతో చేసేది లేక వారు ముగ్గురు ఆత్మహత్యకు యత్నించారు. అక్కడే ఉన్న సిబ్బంది దవాఖానలోకి తీసుకెళ్లి చికిత్స అందించారు. అనంతరం మహిళల మెడికల్ వార్డులో చేర్చారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానందం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు నడుచుకుంటామని వేతనాలు తమకు సంబంధం లేదన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు మాట్లాడుతూ కార్మికులకు డిసెంబర్-2023 నాటికి వేతనాలు చెల్లించామని, కేవలం జనవరి నెలకు సంబంధించిన వేతనం మాత్రమే చెల్లించాలని, మంత్రి ఆదేశాల మేరకే ముగ్గురు కార్మికులను నిలపాలని అనుకున్నప్పటికీ వారిని తొలగించలేదన్నారు. కేవలం వార్డులు మాత్రమే మార్చినట్లు తెలిపారు. ఆందోళనలో అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నకిరేకల్, మార్చి 1 : లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో కేతేపల్లి మండలం ఇనుపాముల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్, కంపాక్స్ బాక్సులు, పెన్నులు, స్టేషనరీ మెటిరీయల్ లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్మన్ దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు సహకారంతో పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు ఉప్పల వెంకటరమణ తెలిపారు.

ఈ డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణ రెడ్డి, హెచ్ఎం కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువులను ఈ-పాస్ మిషన్ల ద్వారానే విక్రయించాలి

- డీఏఓ పాల్వాయి శ్రవణ్‌కుమార్

కనగల్‌లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

నల్లగొండ సిటీ, మార్చి 1 : దుకాణాల యజమానులు ఎరువులను ఈ-పాస్ యంత్రాల ద్వారానే విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ సూచించారు. కనగల్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్